సీఎం సభను విజయవంతం చేయాలి

చిలకలూరిపేట: నిరుపేదల ఆరోగ్యం కోసం నిరంతరం పరితపించే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభించేందుకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి గురువారం సీఎం వైఎస్ జగన్ వస్తున్న నేపథ్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులోకి తెస్తున్నదని చెప్పారు. లింగంగుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మాజీ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, వైఎస్సార్‌సీపీ నాయకులు పఠాన్ తలహాఖాన్, బేరింగ్ మౌలాలి, గుంజి వీరాంజనేయులు, దేవరకొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.




4,500 మందితో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- సీఎం సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపు

నరసరావుపేట: నియోజకవర్గంలో 4,500 మంది వలంటీర్లు, గృహసారథులతో ఈనెల 7వతేదీ నుంచి మా నమ్మకం నువ్వే జగనన్న, జగనే మా భవిష్యత్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే వలంటీర్లు, గృహసారథులకు శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ప్రతి గడపగడప ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గురించి ప్రతి కుటుంబానికి గుర్తు చేస్తామన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, నాయకులు

సీఎం సభకు 100 బస్సులు, పదికార్లు

చిలకలూరిపేట నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభించేందుకు ఆరవ తేదీ గురువారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని నియోజకవర్గం నుంచి 100 బస్సులు, పదికార్లతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళుతున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి వెల్లడించారు. సమావేశంలో జెడ్పీటీసీ పిల్లి ఓబులురెడ్డి, ఎస్టీ విభాగ జోనల్ ఇన్‌చార్జి పాలపర్తి వెంకటేశ్వర రావు, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పి.శివారెడ్డి, జంగం కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి వజ్రాభరణాల గ్రాండ్ ఎగ్జిబిషన్

నాలుగురోజుల పాటు నిర్వహణ



నరసరావుపేట: శారదాంబ జ్యూవెలర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కిస్నా బ్రాండ్ వజ్రాభరణాల గ్రాండ్ ఎగ్జిబిషన్ అండ్ సేల్‌ను స్థానిక పట్టాభి రామస్వామి దేవస్థానం వెంకటేశ్వర కల్యాణం మండపంలో గురువారం నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా శారదాంబ జ్యూయలర్స్ అధినేత నాగసరపు సుబ్బరాయ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 3500 స్టోర్లు కలిగి ప్రజల ఆధారాభిమానాలు చూరగున్న కిస్నా బ్రాండ్‌కు ఉమ్మడి గుంటూరు జిల్లాలో శారదాంబ జ్యువెలర్స్ ఆథరైజ్డ్ డీలర్‌గా వ్యహరిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. కిస్నా బ్రాండ్ ఆభరణాలకు ఐజీఐజీఐ సర్టిఫికెట్‌తో పాటు వీవీఎస్ఇఎఫ్ నాణ్యత ప్రమాణాలతో 90 శాతం బైబ్యాక్ గ్యారంటీ, 95 శాతం ఎక్స్ఛేంజ్ సదుపాయం ఉందన్నారు. రూ.5 వేల నుంచి రూ.30 లక్షల వరకు అన్నీ రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వీటితోపాటు లేటెస్ట్ కలెక్షన్స్, వినూత్న రీతిలో తయారైన విక్టోరియా హారాలు, పచ్చలు కెంపులు, వంకీలు, బ్రాస్లెట్స్, వడ్డాణాలు, చెవిదిద్దులు, హ్యాంగింగ్స్, గాజులు వేలాది రకాల మోడల్స్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శన తొమ్మిదో తేదీవరకు నిర్వహిస్తున్నామన్నారు.



గడ్డిమందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య

యడ్లపాడు: అనారోగ్య సమస్యల్ని తాళలేక వృద్ధురాలు గడ్డిమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కొండవీడు గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండవీడు గ్రామానికి చెందిన కొండమూడి మరియమ్మ (70)కు ఏడేళ్ల కిందట భర్త చనిపోయాడు. అప్పటి నుంచి ఆమె స్వగ్రామమైన కొండవీడులోనే ఒంటరిగా జీవిస్తుంది. కుమారుల్లో ఒకరైన కొండమూడి నాగేశ్వరరావు తల్లి ఉంటున్న గ్రామానికి సమీపంలోని చెంఘీజ్‌ఖాన్‌పేటలో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో షుగరు, బీపీ వగైరా సమస్యలతో బాధపడుతున్న మరియమ్మ ఈనెల 4వ తదీన గడ్డిమందు సేవించింది. సమాచారం తెలిసిన కుమారుడు వెంటనే ఆమెను తెనాలిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదేరోజు అర్ధరాత్రి మృతి చెందింది. ఆస్పత్రి నుంచి వచ్చిన రిపోర్టుతో యడ్లపాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

మద్యానికి డబ్బులివ్వలేదని..

యడ్లపాడు: మద్యానికి డబ్బులివ్వలేదని గడ్డిమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం ..మండలంలోని మైదవోలుకు చెందిన నక్కా యల్లమంద (45) మద్యానికి బానిసై అనారోగ్యం పాలయ్యాడు. అప్పటి నుంచి అతని ఆరోగ్యం పాడవుతోందని భావించి కుటుంబ సభ్యులు నగదు ఇవ్వడం ఆపేశారు. దీంతో మనస్తాపం చెందిన యల్లమంద ఈనెల 3వ తేదీన గడ్డిమందు సేవించి ఇంటికొచ్చాడు.

వాంతులు చేసుకోవడం గమనించి కుటుంబ సభ్యులు ఆరా తీయగా అసలు విషయం చెప్పాడు. వెంటనే అతన్ని చేబ్రోలు మండలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్

వినుకొండ(నూజెండ్ల): భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాషువా కళాప్రాంగణంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బొల్లా పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

చిలకలూరిపేటటౌన్: అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కవులు, కళాకారులకు సన్మానం

వినుకొండ(నూజెండ్ల): బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో భారతదేశ మాజీ ఉపప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ జయంతి సభను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జఫ్రుల్లా మాట్లాడుతూ దేశానికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. నేటి తరం ఆయన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.






సీఎంకు అండగా నిలవాలి

నరసరావుపేట రూరల్: రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం ద్వారా సంక్షేమ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెడ్డినగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి 21వ తిరునాళ్ల మహోత్సవం మంగళవారం రాత్రి ఆయన పాల్గొని ప్రసంగించారు.

మొక్కజొన్న పంట దగ్ధం

రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో పది ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి అయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పొలాలకు వెళ్లిన రైతులు, కూలీలు ఆ పొలాల నుండి పెద్ద ఎత్తున మంటలు రావడం గమనించి రైతులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.

విద్యార్థులకు అన్నదానం

వినుకొండ(నూజెండ్ల):విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు గుండాల జాస్మిన్ డేవిడ్ 10వ వర్థంతి సందర్భంగా వినుకొండ రూరల్ మండలం విఠంరాజుపల్లి సమీపంలోని ఉషోదయ బధిరుల పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.









